# మూడు పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్ల ప్రారంభం







**బజార్ హత్నూర్,నవంబర్ 14(డీడీ9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి, మాడగూడ, రాంపూర్ పాఠశాలల్లో శుక్రవారం రోజు న్యూట్రి గార్డెన్ (కిచెన్ గార్డెన్ )లనుప్రారంభంచేశారు.పిల్లలకున్యూట్రిషన్ అందించుటకొరకు ఈ కార్యక్రమం ఏర్పాట్లు చేయనైనదని అధికారులు తెలిపారు. మధ్యాహ్నభోజనం పథకంకు ఈ గార్డెన్లలో పండించిన తాజా కూరగాయలు, ఆకుకూరలను సాగుచేసి వాటిలో పోషకవిలువలుపుష్కలంగా లభించును. వాటితో బడిపిల్లలకు భోజనం పెడితే వారి ఎదుగుదలకు, జ్ఞాపక శక్తి తదితర సామర్థ్యంకి ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు.అట్లనే కూరగాయలు, ఆకుకూరలు పండించు విధానం పిల్లలకు ఒక పాటంగా నేర్పినట్లు అవుతుందని ఈ రోజు న్యూ కర్రీ లీఫ్ ప్లాంట్స్ నాటినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలోబజార్ హత్నూర్ ఎంపీడీఓ, ఎంపీవో, జి ఓ స్టాఫ్, ఏ పి ఓ, ఈ జి ఎస్ స్టాఫ్,ఆయాపాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బోథ్లో ఘనంగా జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు

- మన బీసీ బిడ్డను ఓడించ
- డానికి బిఆర్ఎస్ నాయకులు చాలా విశ్వప్రయత్నాలు చేశారు,కానీ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు - ఆదే గజేందర్.
- విజయం కాంగ్రెస్ పాలన
- పై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా బోథ్ నియోజకవర్గంలో 10కి 10 జడ్పీటీసీలు కైవసం చేసు కుంటామని ధీమా వ్యక్తం చేశారు





**బజార్ హత్నూర్, నవంబర్ 14(%ణణ%9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలకేంద్రములోశుక్రవారం రోజు కాంగ్రెస్ శ్రేణులు జూబ్లీహిల్స్ గెలుపు సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆదే గజేందర్ ఈ సందర్భంగా అన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించ డం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నేరడిగొండ మండల కేంద్రం లో పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని విజయో త్సాహాన్నిపంచుకున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఇది ఒక రెఫరెండమని నియోజకవర్గం ఇంచార్జిఆదేగ జేందర్అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు ఆ పార్టీని విశ్వసిం చలేదన్నారు. ఇదే ఊపుతో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేసారు. గెలిచిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బోథ్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదముంకు గురి అయినఇంటిని పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**బజార్ హత్నూర్, నవంబర్ 14(%ణణ%9వార్త):-**ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని మర్లపెల్లి గ్రామానికి చెందిన ఇందూర్ మల్లేష్ ఇల్లు ఇటీవలే అగ్ని ప్రమాదముకు గురి అయినదన్న విషయాన్ని తెలుసున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం రోజు అక్కడకు వెళ్లారు.వెళ్లి దగ్గమైన ఇంటిని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణ సహాయం కింద రూపాయలు 10 వేల ఆర్థిక సాయం అందించారు.అనంతరం అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి సహాయం చేస్తాను అని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే తో పాటు పలువురు మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# సాలూర పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం వైభవంగా

**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 14 (డీడీ9 వార్త)**

: సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన వేడుకల్లో ఎక్ భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమాన్ని భాగంగా చేర్చి, భారత దేశంలోని వివిధ రాష్ట్రాల మధ్య సాంస్కృతిక ఐక్యత, పరస్పర అవగాహన పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది హర్యాన్వి భాషను నేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు హర్యానా రాష్ట్రానికి చెందిన ప్రత్యేక వంటకాలతో హర్యాన్వి ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా వంటకాలు సిద్ధం చేసి ఆహార స్టాల్లు ఏర్పాటు చేసి విక్రయించారు.సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో "భారత్ మే హర్యాన్వి", "జై జై హర్యాన్వి" వంటి హర్యాన్వి భాషా పాటలకు విద్యార్థులు అద్భుత నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజీమంజూష భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ సేవలను స్మరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ గారి కృషి అపారమని, బాలలపై ఆయన చూపిన మమకారం వల్లే నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురాణే విజయ్ కుమార్, లింబగిరి జ్యోత్స్న, మాడ విజయలక్ష్మి, దాసరి సుధారాణి, బగారే లక్ష్మి, రుద్ర సంతోష్కుమార్ యాదవ్, సంగిత్ రావు, అరుణ్ కుమార్, గందం సాయిలు, దండు రాజ్కుమార్, కాంబ్లే విఠల్, గాండ్ల అబ్బయ్య, వనజ, స్వర్ణ, అంజనా, అక్షయ్ జాదవ్, మేడి రావి, సాయిలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి : బీఎల్పీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 13 (డీడీ9 వార్త):** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఎడపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిఎల్పి ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఎడపల్లి మండల పరిధిలోని జాన్కంపేట్ గ్రామంలో గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ సర్వే నంబర్ 188/1లో నివాసం ఉంటున్న 50 పేద కుటుంబాలకు ఇప్పటివరకు గృహాలు మంజూరు కాలేదని పేర్కొన్నారు. ఈ అర్హులైన కుటుంబాలకు తక్షణమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎడపల్లి, అంబం గ్రామాల్లో జోగిని కుటుంబాలకు 1987లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం స్వంత ఇల్లు, సాగు భూములు కేటాయించినా ఇప్పటికీ ఆ కాలనీలు శిథిలావస్థకు చేరాయని తెలిపారు. అంబం గ్రామంలోని జోగిని కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తలారే సంజయ్, బిఎల్పి బోధన్ డివిజన్ కన్వీనర్ డి.పోశెట్టి, డివిజన్ నాయకుడు లాలు కాంప్లే తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడులను రద్దు కై బీడీ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 13 (డీడీ9 వార్త) :** మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు కోసం బీడీ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. బోధన్ పట్టణంలో బీడీ కార్మికులతో గురువారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ... దేశంలో కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, పెద్ద మల్టీ నేషనల్ కంపెనీల ప్రయోజనాలకు అనుకూలంగా కోడ్ లు రూపొందించిందని తీవ్రంగా విమర్శించారు. ఈ కోడ్ ల కారణంగా కార్మికులు యూనియన్ ఏర్పాట్లు, సమ్మెలు హక్కుల కోసం పోరాటాలు చేయడం కష్టమవుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈపీఎఫ్ కార్మికుల పెన్షన్ రూ. 9 వేలకు పెంచి ఇవ్వాలని, పీఎఫ్ నిధులను షేర్ మార్కెట్లో పెట్టకూడదని కోరారు. పీఎఫ్ లోని తప్పులను సరిచేసి కార్మికులకు రావలసిన డబ్బులను వెంటనే చెల్లించాలనివెంటనే చెల్లించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన బీడీ కార్మికులకు జీవనభృతిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి. లక్ష్మి, హరి ప్రియ, సవిత, కవిత, నవీన, సునందా, గంగామణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సహకార రంగం రైతులకు ఆర్థిక బలం: పీఏసీఎస్ చైర్మన్ అల్లే జనార్ధన్



**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 14 (డీడీ9 వార్త) :** దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి 20 వరకు జరిగే అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో 72వ వారోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షుడు అల్లే జనార్ధన్ జాతీయ సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సహకార రంగం ద్వారానే రైతులు, పేద ప్రజల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలని, సంఘం లక్ష్యాలను చేరుకోవడానికి సహకరించాలని కోరారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా సంఘాన్ని మరింత బలోపేతం చేయవచ్చని, తద్వారా ఎక్కువ మందికి లబ్ధి చేకూరుతుందని ఆయన వివరించారు. ఈ ?కార్యక్రమంలో ఆ సంఘ సీఈఓ బస్వంత్ రావు, పాలకమండలి సభ్యులు, సహకార సంఘం సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో చట్టపరమైన అవగాహన పెంపు అవసరం




**నిజామాబాద్, నవంబర్ 14 (డీడీ9 వార్త) :** పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్కుమార్ సుభేదర్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నాగారంలోని జువెనైల్ జస్టిస్ బోర్డులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలు చట్టాలపై అవగాహన పెంచుకోవడం, మంచి-చెడుల మధ్య తేడాను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని సూచించారు. చిన్న వయస్సులో తెలియక చేసే పనులు భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని, నేటి పరిస్థితుల్లో చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు వేధింపుల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న వయస్సు నుంచే స్త్రీలకు గౌరవం ఇవ్వాలనే విలువను అలవర్చుకోవాలని ఆయన పిల్లలకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం పిల్లలకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేజేబి సూపరింటెండెంట్ నాగేశ్వర్, సభ్యులు వెంకటరమణ గౌడ్, శ్రీలత, డిఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ షైలజా రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థిగా 25 ఏళ్ల యువతీ మైథిలి ఠాకూర్ గెలుపు దిశగా



**బజార్ హత్నూర్, నవంబర్ 14(%ణణ%9వార్త):-** సగానికిపైగా ముస్లిం ఓటర్లున్న బీహార్లోని ఆలీనగర్ నియోజక వర్గంలో.. నామినేషన్ వెయ్యడానికి కూడా ఎవరూ ముందుకు రాకపోతే.. పాతికేళ్ల ఈ యువతి బీజేపీ నుంచి పోటీ చేసింది.. ప్రస్తుతం దాదాపు లక్ష ఓట్ల మెజారిటీతో అఖండ విజయం వైపు పరుగులు తీసింది.ఆమె పేరు మైథిలి ఠాకూర్.. ఆమె %ఽ% ఆమె సాధించనున్న విజయం కదా! నిజమైన నారీశక్తికి అర్థం %ఽ% పరమార్థం ఇదే మరీ.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో మధుమేహంపై అవగాహన




**నిజామాబాద్, నవంబర్ 14 (డీడీ9 వార్త) :** ప్రపంచ డయాబెటిక్ డేను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్ పల్లి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్టాండ్ వద్ద ఉచిత డయాబెటిక్ క్యాంప్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో చౌటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్ చిలివేరి పవన్ కుమార్ ఆధ్వర్యంలో 130 మందికి పరీక్షలు నిర్వహించి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లుక్క గంగాధర్ మాట్లాడుతూ... ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న డయాబెటిస్‌ను నియంత్రించడానికి ప్రజలు మానసిక ఉల్లాసం, శారీరిక శ్రమ, సంపూర్ణమైన ఆహారం తీసుకోవడం తప్పనిసరని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి షుగర్ టెస్ట్ చేసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రించుకునే అవకాశం ఉంటుందని, ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి రేవతి నలిమెల గంగాధర్, క్యాషియర్ తెడ్డు రమేష్, చింత ప్రదీప్, సుంకరి విజయ్ కుమార్, జగన్, రాహుల్, గణేష్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# బిహార్ ఎన్నికల విజయం పై బోధన్ లో బీజేపీ శ్రేణుల సంబరాలు



**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 14 (డీడీ9 వార్త) :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏ కూటమి 244 స్థానాలకు గాను 200లకు పైగా స్థానాలను గెలుచుకుని భారీ విజయం సాధించిన సందర్భంగా బోధన్ పట్టణంలో బీజేపీ శ్రేణులు శుక్రవారం సంబరాలు చేశారు. బీజేపీ బోధన్ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో ఈ విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి పప్పుల వేణు, కార్యదర్శి సప్నిల్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఎనుగంటి గౌతమ్ గౌడ్ తో పాటు లింగం, అనిల్, ఫణి, ప్రీతమ్ గౌడ్, బిల్లా విజయ్, సాగర్, శ్రీకాంత్, రాజు, పడాల శ్రీనివాస్, కుమార్, లోకేష్, ధర్మేందర్ సింగ్, పంజాబ్ సింగ్, పవన్ కల్యాణ్, భాస్కర్, నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత నిర్మాణం కోసం బాలల దినోత్సవం




**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 14 (డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల (సాలూర) పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలు కేవలం ఉత్సవంగా కాక, భావి భారత నిర్మాణంపై విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలిచాయి. ?ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఉపాధ్యాయ బృందం దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... నెహ్రూజీకి పిల్లల పట్ల ఉన్న ప్రేమను, దేశ భవిష్యత్తులో బాలల పాత్ర ఎంత కీలకమో విద్యార్థులకు వివరించారు. ?అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వారిలోని దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీశాయి. గురుకుల విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా బాలల దినోత్సవం యొక్క స్ఫూర్తిని నిజం చేశారు. ప్రతి చిన్నారి గొప్ప భవిష్యత్తుకు వారధి అనే సందేశాన్ని ఈ వేడుకలు చాటి చెప్పాయి.

# న్యూమోనియాపై అప్రమత్తత అవసరం : సాలూర వైద్యాధికారి రాజ్ కుమార్



**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 14 (డీడీ9 వార్త) :** సాలూరలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో శుక్రవారం మండల వైద్యాధికారి రాజ్‌కుమార్ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు న్యూమోనియా వ్యాధిపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ... న్యూమోనియా అనేది చలికాలంలో చిన్నపిల్లల్లో ఎక్కువగా కనిపించే శ్వాసకోశ వ్యాధి అని, దీర్ఘకాలిక జ్వరం, దగ్గు, వేగంగా శ్వాసించడం, అలసట, ఛాతిలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స ప్రారంభించాలని సూచించారు. ఈ వ్యాధిని నివారించుకోవాలంటే పిల్లలు తప్పనిసరిగా చలి నుండి పూర్తి రక్షణ పొందాలని, పోషకాహారం తీసుకోవడంతో పాటు రోజూ వేడి నీరు తాగే అలవాటు చేసుకోవాలని తెలిపారు. తరచుగా చేతులు కడుక్కోవడం వంటి శుభ్రత నియమాలను పాటించడం ద్వారా ఈ అంటువ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆశ వర్కర్ సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బజార్ హత్నూర్ లో కాంగ్రెస్ పార్టీ సంబురాలు

**బజార్ హత్నూర్, నవంబర్, 14(%ణణ%9 వార్త ):-** హైదరాబాద్ జిల్లా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల పోరులో కాంగ్రెస్ అభ్యర్థినవీన్ కుమార్ యాదవ్ 24 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపు సాధించిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ పార్టీ కార్యకర్తలు కల్సి బాణా సంచా కాల్చి సంబురాలు జరిపారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి పాత బస్ స్టాండ్ వరకు పార్టీ జెండాలు చేత బట్టి ర్యాలీ గా నినాదం చేస్తూ వచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, సోనియా గాంధీ జిందాబాద్, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు.బాణా సంచా కాల్చిన పిదప ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయం అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్కె పాండురంగ్, సీనియర్ కాంగ్రెస్





కార్యకర్తలు, నాయకులు మాట్లాడుతూ ప్రజలు ప్రజా పాలనకు పట్టం కట్టారని అన్నారు. నాయకులు విట్టల్, మహేబూబ్ పాషా,సందీప్, పాండురంగ్, వెంకటరమణ,, కుంచం గంగాధర్, జంగుబాపు, మ్యాకల కిషన్,షేక్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# బడా భీమ్‌గల్ లో ఉచిత డయాబెటిస్ వైద్య శిబిరం

**నిజామాబాద్, నవంబర్ 14 (డీడీ9 వార్త) :** ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ భీమ్‌గల్-వేముగల్లు ఆధ్వర్యంలో బడా భీమ్‌గల్ గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మధుమేహంపై ప్రజలలో అవగాహన పెంచడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ క్లబ్ సభ్యులు ఉచితంగా రక్తంలో చక్కెర స్థాయి పరీక్షలు నిర్వహించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పడల పురందర్ మాట్లాడుతూ... మారుతున్న జీవనశైలి కారణంగా మధుమేహం ఒక పెద్ద ఆరోగ్య సమస్యగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని నియంత్రించడానికి ముందుగా పరీక్షించుకోవడం సరైన ఆహారం తీసుకోవడం తో పాటు నిత్యం వ్యాయామం చేయడం చాలా ముఖ్యమని తెలియజేశారు. భవిష్య



త్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి, ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానికి తమ వంతు సహాయాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.లయన్స్ క్లబ్ భీమ్‌గల్-వేముగల్లు సమాజానికి అందిస్తున్న సేవల్లో భాగంగా ఈ కార్యక్ర మం ఒక గొప్ప అడుగని స్థానిక ప్రజలు, ప్రముఖులు క్లబ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జెల చైతన్య, కోశాధికారి ఎడ్ల శేఖర్, ఉపాధ్యక్షుడు హన్మండ్లు, కో ఆర్డినేటర్ డా. శ్రీకాంత్ రామావత్, పీఆర్వో పురస్తు లింబాద్రి, సహాయ కో ఆర్డినేటర్ భూక్యా లింబాద్రి, క్లబ్ సభ్యులు ధనుంజయ్, ర్యాడా శ్రీనివాస్, కమిటీ సభ్యులు రాగుల మోహన్, పిట్ల శ్రీనివాస్, సురేష్, బద్రి, లింబాద్రి, రాజు, సుమన్ సహా ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా ఆరోగ్య జాతర

**బజార్ హత్నూర్, నవంబర్, 14(%ణణ%9వార్త):-** బజార్ హత్నూర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరోగ్య కళాశాల కార్యక్రమంలో భాగంగా మన జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు న్నటువంటి ఆరోగ్య కళాశాల ప్రోగ్రాం ప్రారంభించిఏడాది కాలం కావస్తుంది.గత ఏడాది బాలల దినోత్సవంసందర్భంగా ఆరోగ్యజాతరనిర్వహించడానికనిఆయన ఆదేశించారు.అందుకనుగుణంగా ప్రతి స్కూల్ కళాశాలలో ఆరోగ్య జాతర కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల బజార్హత్నూర్




లోఈమేరకు విద్యార్థులు. వ్యక్తిగత పరిశుభ్రత%ం%మానసిక ఆరోగ్యము, యాంటీ డ్రగ్స్అనే అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ఆరోగ్య కళాశాల ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ శ్రీ జ్ఞానేశ్వర్షిండే కమి ట్టీ (లెక్చరర్)నిసన్మానించడం. ఇందులోకళాశాల ప్రిన్సిపల్.కే.సునీల్ కుమార్,అధ్యాపకులబృందం, బోధనేతరం ిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు నేటి సమాజానికి వెలకట్టలేని ఆస్తి-కామారెడ్డి పట్టణ సీఐ నరహరి

**కామారెడ్డి,నవంబర్ 14(డిడి9 వార్త) :** బాలల దినోత్సవం సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారుల ప్రాణ రక్షణకు ప్రతీ వ్యక్తి ముందుకు రావాలని కామారెడ్డి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం తలసేమియా అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన సిఐ నరహరి మాట్లాడుతూ చిన్నారులు నేటి సమాజానికి వెలకట్టలేని ఆస్తి వారి ప్రాణాలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత తలసేమియా బాధిత పిల్లలకు సమయానికి రక్తం అందితే వారి జీవితం వెలుగుతుంది అని అన్నారు.ఈ సందర్భంగా వైద్య నిపుణులు డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా పరిస్థితిపై ముఖ్యాంశాలు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8,000 మంది చిన్నారులు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 250 మంది చిన్నారులుఈ వ్యాధితో పోరాడుతున్నారని తెలిపారు. బాధితుల కోసం గత మూడు సంవత్సరాల్లో 4,500 యూనిట్ల రక్తం సేకరించి అందజేసినట్లు వివరించారు.అంతేకాక, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగాపరీక్ష చేయించుకుంటే తలసేమియా బాధిత శిశువుల జననం నివారించవచ్చని గుర్తుచేశారు.పిల్లలకు రక్త కొరత లేకుండా ఉండేందుకు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సంయుక్తంగా నిరంతర కృషి చేస్తున్నాయని సిఐ నరహరి తెలిపారు.యువత రక్తదాన స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైదర్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాశ్, ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్, పర్ష వెంకటరమణ, డాక్టర్ పుట్ల అనిల్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం

**గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు**

**కామారెడ్డి,నవంబర్ 14(డిడి9 వార్త) :** శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడంతో కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం జరిగింది. పార్టీ శ్రేణులు మిఠాయిలు తినిపించుకుంటూ నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నరు.తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించారని మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా అన్నారు దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చింది. ఈరోజుకైనా ప్రజలు న్యాయం వైపు ఉన్నారు అని అన్నారు. నవీన్ యాదవ్ కి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,ఉర్దొండ వనిత రవి, జూలూరు సుధాకర్, తాటి ప్రసాద్, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబా, మామిళ్ళ రమేష్, గడ్డమీది మహేష్, సుగుణ, రంగా రమేష్, గడ్డం సురేందర్ రెడ్డి,నరసొల్ల మహేష్, కాంగ్రెస్




నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో “కిడ్స్ విత్ ఖాకి” అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం.

- నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భావించి, వారికి అవగాహన కల్పిస్తూ సేఫ్ కామారెడ్డి దిశగా ముందడుగు.
- నిజాంసాగర్ చౌరస్తాలో స్కూల్ విద్యార్థులతో రోడ్ సేఫ్టీ స్కిట్ ప్రదర్శన %-% రోడ్డు నియమాలు పాటిస్తేనే సురక్షితంగా గమ్యానికి చేరుకోగలమని సందేశం
- మొత్తం 160 మంది విద్యార్థులతో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొన్నారు.
















**కామారెడ్డి,నవంబర్ 14(డిడి9 వార్త) :** బాలల దినోత్సవం సందర్భముగా కిడ్స్ విత్ ఖాకి కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వద్ద విద్యార్థుల ద్వారా కళ్లకు కట్టినట్టు అర్థమయ్యేలా మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ఓ కుటుంబం ఎలా సర్వస్వం కోల్పోతోందో, అలాగే చట్టబద్ధంగా ప్రయాణించే నిరపరాధులు కూడా ఎలా ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారో ఒక ప్రదర్శన రూపంలో చూపించారు. ఇదే విధంగా వివిధ నిర్లక్ష్యాలతో రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతాయో ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. తదుపరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కామారెడ్డి ఏఎస్పీ గార్ల చేత సేఫ్ కామారెడ్డి పోస్టర్‌ను, విద్యార్థులకు అందించే జ్ఞాపికలు, బ్యాడ్జ్‌లను ఆవిష్కరించారు.ఆ తర్వాత జిల్లా పోలీస్ కార్యాలయంలో పైనుంచి చూస్తే సేఫ్ కామారెడ్డి అని స్పష్టంగా కనిపించేలా విద్యార్థులు, పోలీసు సిబ్బంది క్రమబద్ధంగా నిలబడి ప్రత్యేక ప్రదర్శన చేశారు.అనంతరం అందరి చేత రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయి ంచారు.

**- అనంతరం పోలీస్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా నేర్చుకున్న విషయాలను నిజ జీవితంలో ఆచరణలో పెట్టి, రోడ్డు భద్రత నియమాలు అందరికీ తెలియజేయాలి,అని బాలల - **దినోత్సవ శుభాకాంక్షలతో పాటు సూచనలు అందించారు.**

**జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ**

“బాలల దినోత్సవం సందర్భంగా వారికి జీవితాంతం గుర్తుండే ఒక మంచి బహుమతి ఇవ్వాలనే ఆలోచనతోనే కిడ్స్ విత్ ఖాకి కార్యక్రమం ప్రారంభించడం జరిగింధని నేటి బాలలే రేపటి పౌరులు అన్న భావంతో, రోడ్డు భద్రత నియమనిబంధనలు, పోలీస్ కార్యాలయ పని తీరులు, పోలీస్ స్టేషన్ విధివిధానాలపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతోంది. విద్యార్థులను అంబాసిడర్లుగా తయారు చేసి, వారి ద్వారా మిగతా విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల వారికి ఈ సందేశాన్ని తీసుకెళ్లేలా ప్రోత్సహిస్తున్నాం అన్నారు. సేఫ్ కామారెడ్డి లక్ష్యంగా భవిష్యత్తుకు పునాది వేస్తున్నాం అని తెలిపారు.ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే సంకల్పంతో అందరం కృషి చేసిన ఫలితంగా ఎక్కువ ప్రమాద మరణాలను తగ్గించగలిగాం అని కూడా వివరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం సందర్శనలో భాగంగా, విద్యార్థులకు ఫింగర్ ప్రింట్, స్పెషల్ బ్రాంచ్, క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వంటి విభాగాల పనితీరుపై సమగ్ర అవగాహన కల్పించారు. తర్వాత సైబర్ క్రైమ్ సంబంధిత అంశాలు, ఆన్‌లైన్ మోసాలు, భద్రతా జాగ్రత్తలు వంటి విషయాలను వివరించారు. షీ టీమ్స్ భరోసా పోలీస్ కంట్రోల్ రూమ్ పనితీరు మరియు సంప్రదించాల్సిన నంబర్లను కూడా తెలియజేశారు. డాగ్ స్క్వాడ్ సహాయంతో గంజాయి, పేలుడు పదార్థాలు వంటి వాటిని ఎలా గుర్తిస్తారో ప్రత్యక్షంగా చూపించారు.తదుపరి విద్యార్థుల పోలీస్ స్టేషన్ సందర్శనలోఒక బాధితుడు దరఖాస్తు ఇవ్వడం నుండి, నమోదు, కేసు విచారణ, చార్జ్ షీట్ దాకా మొత్తం ప్రక్రియ, డయల్ 100 విధివిధానాలు, డ్రంక్%డ%డ్రైవ్ చెక్‌లు తదితర అంశాలను ప్రత్యక్షంగా చూపించారు. చివరిగా విద్యార్థులకు జ్ఞాపికలను స్టేషన్ అధికారులు అందించి,కిడ్స్ విత్ ఖాకి మరియు సేఫ్ కామారెడ్డి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపు ఎస్పీ కే. నర్సింహారెడ్డి , ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి,సంబంధిత డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణంలో నీటి సరఫరాలో తాత్కాలిక అంతరాయం



**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 14 (డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ 12.22 ఎంఎల్డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో ఫిల్టర్ మీడియా మార్పు పనులు జరగనున్నందున, సోమవారం నుండి దాదాపు ఒక నెల పాటు పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని బోధన్ పురపాలక సంఘం కమిషనర్ జాదవ్ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రణాళిక ప్రకారం ప్రతి వారంలో ఒకరోజు, ఒక్కో జోన్‌లో మాత్రమే నీటి సరఫరా పరిమితం అవుతుందని, పట్టణ ప్రజలు తమ అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకుని, పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించవలసిందిగా కోరారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ విజయం



**కామారెడ్డి,నవంబర్ 14(డిడి9 వార్త) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, నియోజకవర్గ ప్రజలకు మరియు కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ విజయాన్ని పురస్కరించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎన్నికల్లో కృషి చేసిన %ూజజ% అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు మరియు ప్రతినిధుల ుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నవీన్ యాదవ్ ప్రకటించిన ప్రకారం, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి పథంలో ముందువరుసలో నిలిపే విధంగా కృషి చేయబడుతుంది.

# బీర్కూర్‌లో వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహణ




**బాన్సువాడ,నవంబర్ 14(డిడి9 వార్త) :** శుక్రవారం వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీర్కూర్ మండలంలోని మండల రెవిన్యూ కార్యాలయంలో ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరియు ఆఫీస్‌లో పనిచేసే ఉద్యోగులకు ఈ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల %వీ=ూ% సాయి బుజంగరావ్, రమణ, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలే రమేష్, ట్రెజరర్ మేకల గాలయ్య, జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్, సీనియర్ లయన్స్ సభ్యులు రషిద్ మరియు కిషోర్ దాస్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు







**కామారెడ్డి,నవంబర్ 14(డిడి9 వార్త) :** బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చూపిన బాలల సంక్షేమ మార్గాన్ని స్మరించుకున్నారు. నేటి పిల్లలు రేపటి దేశ భవిష్యత్తని గుర్తుచేస్తూ, వారి విద్య, ఆరోగ్యం, రక్షణ కోసమే అందరూ కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పాల్గొన్నారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. పోలీస్ కార్యాలయ పరిసరాల్లో పిల్లల కోసం నిర్వహి ంచిన చిన్నపాటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘన నివాళులు ు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ



**కామారెడ్డి,నవంబర్ 14(డిడి9 వార్త) :** కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి అర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఉర్దొండ వనిత రవి, జూలూరు సుధాకర్, తాటి ప్రసాద్, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబా, మామిళ్ళ రమేష్, గడ్డమీది మహేష్, సుగుణ, రంగా రమేష్, నరసొల్ల మహేష్‌లు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల విజయం నసురుల్లాబాద్‌లో ఎన్డీయే సంబరాలు





**బాన్సువాడ,నవంబర్ 14(డిడి9 వార్త) :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించడంతో నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరిపారు.మండల బీజేపీ అధ్యక్షులు చందూరి హన్మాండ్లు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని అభివృద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలకు బీహార్ ప్రజలు మద్దతు తెలిపారని చెప్పారు. మౌలిక సదుపాయాలు, విద్య%-%ఉద్యోగాలు, శాంతిభద్రతల బలోపేతం ఎన్డీయేకు విజయాన్ని తెచ్చిన ప్రధాన కారణాలన్నారు.ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను ఓటర్లు తిరస్కరించారని, కాంగ్రెస్%-%ఆర్జేడీ కూటమిపై ప్రజలు మరోసారి అవిశ్వాసం వ్యక్తం చేశారని హన్మాండ్లు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ దేశవ్యాప్తంగా బలహీనపడుతున్నదని, బీహార్ ఫలితాలు దీనికి నిదర్శనమని అన్నారు.బీహార్ ప్రజలు ఎన్డీయేపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు గంగాధర్ గుప్తా, శేఖర్, సాయిలు, రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల ఆహ్వానం %- 2025-26

%కామారెడ్డి,నవంబర్ 14(డిడి9 వార్త) : కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 10వ తరగతుల్లో చదువుతున్న విద్యార్థులు, అలాగే ప్రభుత్వం గుర్తించిన కోడ్ ఉన్న) ప్రైవేట్ పాఠశాలల్లో 9వ మరియు 10వ తరగతుల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి 2025%-%26 విద్యా సంవత్సరానికి ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి పి. వెంకటేష్ తెలిపారు.అర్హులైన విద్యార్థులు తమ పాఠశాల ప్రధానోపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## తృటిలో తప్పిన అగ్ని ప్రమాదం



కామారెడ్డి,నవంబర్ 14(డిడి9 వార్త) : కామారెడ్డి జిల్లా బరంగేడ్గి గ్రామంలో తృటిలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం, లక్కపల్లి హొన్మగొండ ఇంట్లో ఉదయం పూజ గదిలో దీపారాధన చేసిన అనంతరం కుటుంబ సభ్యులు బయట కూర్చున్నారు.కొద్ది సేపటికే ఇంటి లోపల నుంచి పొగలు వస్తుండటం గమనించిన కుటుంబీకులు పరుగెత్తి వెళ్లి చూడగా పూజ గదిలో మంటలు అంటుకున్నాయి. ఇంట్లో ఎలుకలు సంచరిస్తూ దీపాన్ని పక్కన ఉన్న సామాగ్రిపై పడవేయడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది.వెంటనే స్థానికులను అప్రమత్తం చేయడంతో వారు సహకరించి మంటలను ఆర్పివేశారు. పెద్ద ప్రమాదం తప్పడంతో కుటుంబీకులు ఊపిరిపీల్చుకున్నారు. ఘటనపై గ్రామస్థులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

## సైన్య సేన సేవా కార్యక్రమం

**- బిక్షటనం చేస్తున్న వారిని స్వయం ఉపాధి దారిలోకి తీసుకువచ్చిన ఎర్రోళ్ల నరేష్**



ఎల్లారెడ్డి, నవంబర్ 14(డిడి9 వార్త) : సైన్య సేన ఆధ్వర్యంలో రోడ్డుపై బిక్షటనం చేస్తూ జీవనం సాగిస్తున్న పలువురిని ప్రోత్సహించి, వారికి స్వయం ఉపాధి కల్పించే సేవా కార్యక్రమాన్ని ఎర్రోళ్ల నరేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈ నెల 18వ తేదీన నిర్వహించబడగా, మొత్తం 15 మందికి చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించేలా ఆర్థిక సహాయం అందించారు. వారిలో కొందరికి కూరగాయల వ్యాపారాన్ని ఏర్పాటు చేయగా, మరికొందరికి వారు ఆసక్తి ఉన్న రంగాల్లో వ్యాపారం పెట్టుకునేలా ప్రోత్సాహం అందించారని నరేష్ తెలిపారు. దేవాలయాల వద్ద, రహదారులపై ఎక్కడపడితే అక్కడ బిక్షటనం చేయడం పెరుగుతుండటంతో, ఆ వ్యక్తులను వ్యక్తిగతంగా కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని, బిక్షటనం మానుకుని స్వయం ఉపాధితో జీవనం సాగించాలని వారికి నరేష్ సూచించారు."మాకు చిన్న వ్యాపారం పెట్టిస్తే మా కాళ్ల మీద మేమే నిలబడగలం" అని బిక్షటనం చేస్తున్న వారు చెప్పిన వెంటనే, వారికి సహాయం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించానని ఎర్రోళ్ల నరేష్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## బీసీల హక్కుల సాధనకై ఈ నెల 16న నిజామాబాద్ లో 'వాక్ ఫర్ జస్టిస్'



నిజామాబాద్, నవంబర్ 14 (డీడీ9 వార్త) : రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఈ నెల 16న నిజామాబాద్ లో 'వాక్ ఫర్ జస్టిస్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీ జేఏసీ రాష్ట్ర కోఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో వివిధ 'అష్టాదశ' కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం7 గంటలకు నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో ఈ కార్యక్రమం జరగనుందని, ఈ పోరాటానికి బీసీలతో పాటు బహుజనలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో దర్శనం దేవేందర్, కరిపె రవీందర్, కొయ్యాడ శంకర్, బగ్గలి అజయ్ చంద్రకాంత్, ఆర్టీసీ నర్సయ్య, బాలన్న, నరేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కామారెడ్డిలో ట్రాఫిక్ అవగాహన సదస్సుకు హాజరైన బాన్సువాడ విద్యార్థులకు ప్రత్యేక సన్మానం




బాన్సువాడ,నవంబర్ 14(డిడి9 వార్త) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన సదస్సుకు బాన్సువాడలోని వివిధ పాఠశాలలకు చెందిన పది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎస్పీ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించబడింది. విద్యార్థులు సదస్సులో చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.సదస్సు అనంతరం బాన్సువాడకు చేరుకున్న విద్యార్థులను స్థానిక సీఐ శ్రీధర్ ప్రత్యేక బహుమతులు అందజేసి అభినం దించారు. విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని, సమాజంలో మార్పు తీసుకు రావడానికి విద్యార్థుల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ప్రైవేట్ విద్యను ప్రోత్సహించడం పాలక వర్గాల కుట్ర: న్యాయవాది శ్రీనివాస్






బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 14 (డీడీ9 వార్త) : అసమానతలు సృష్టించి, ధనికుడికి ఒక విద్య, పేదవాడికి మరొక విద్యను అందిస్తూ, విద్యను కోట్ల రూపాయల వ్యాపారంగా మార్చిన పాలకుల కుట్రలను విద్యార్థులు తిప్పికొట్టాలని న్యాయవాది జి. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ మధుమలాంచ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పట్టణ మహాసభ శు క్రవారం జరిపారు. ఈ సభకు అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజ్యాంగం హామీ ఇచ్చిన ఉచిత, నిర్బంధ విద్యను కాలరాసి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ, ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న పాలకుల తీరు దుర్మార్గమన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 రాజ్యాంగ విరుద్ధమని, ఇది విద్యా కాషాయీక రణకు, అశాస్త్రీయ భావజాలం వ్యాప్తికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌పై పాలకులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, జార్జి రెడ్డి వంటి వారి స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా సాధనకై పీడీఎస్ యూ జెండా కింద విద్యార్థులు ముందుండి ఉద్యమించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్. గౌతమ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. కార్తీక్ సహా సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఆర్కే, ఆయుష్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాసుల బాలరాజు**





బాన్సువాడ,నవంబర్ 14(డిడి9 వార్త) :బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఆర్కే హాస్పిటల్స్ మరియు ఆయుష్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలు ఈ రోజు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడలో ప్రజలకు సమగ్ర వైద్య సదుపాయాలను అందించడం అత్యంత అవసరమని అన్నారు. స్థానికులకు నాణ్యమైన వైద్యం అందించడంలో, అత్యల్ప ఖర్చులో సేవలు అందించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ప్రారంభో త్సవంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ ఎరవల కృష్ణారెడ్డి, బాన్సువాడ మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ ఎంపీపీ ఎజాజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల రవీందర్, మోహన్ నాయక్, మాజీ కౌన్సిలర్లు హకీమ్ సహా అనేక ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.ఈ కొత్త హాస్పిటల్స్ ప్రారంభం, బాన్సువాడ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తుందని వారు తెలిపారు.

## బోధన్‌లో అయ్యప్ప స్వాములకు నిత్య బిక్ష ప్రారంభం





బోధన్, నిజామాబాద్ జిల్లా , నవంబర్ 14 (డీడీ9 వార్త) : బోధన్ ఏకచక్ర అయ్యప్ప స్వామి ఆలయంలో మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు ఉద్దేశించిన నిత్య బిక్ష (అన్నదానం) కార్యక్రమాన్ని బోధన్ ఏసిపి శ్రీనివాస్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం జనవరి 5వ వరకు నిత్యం కొనసాగుతుందని అయ్యప్ప ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు పల్లంపాటి శివ నారాయణ తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం పర్యవేక్షణకు ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయబడిందని, ఇందులో కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, పావులూరు వెంకటేశ్వ రరావు, మాటూరి ప్రసాద్, చల్లా శ్రీనివాసరావు, రమేష్, బ్రహ్మ య్య గౌడ్ సోదరులు ఉన్నారని వివరించారు. ఈ అవకాశాన్ని స్వాములు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, దాతలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ తహసీల్దార్ విటల్, ఎలక్ట్రిసిటీ ఏఈ నాయిని కృష్ణతో పాటు పలువురు స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## బీహార్ విజయంతో నిజామాబాద్ బీజేపీ శ్రేణుల సంబరాలు





,నిజామాబాద్ , నవంబర్ 14 (డీడీ9 వార్త) : బీహార్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి గారి అధ్యక్షతన విజయోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ అతిథిగా హాజరై కార్యకర్తలను ఉత్సాహపరిచారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర ప్రధాన రహదారి గుండా సాగి, అనంతరం నిఖిల్ సాయి చౌరస్తా వద్ద టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు. స్వీట్లు తినిపించుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ... ఈ విజయం కేవలం బీహార్ రాష్ట్రానికే కాకుండా, దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్న శక్తుల విజయానికి సూచిక అని, 'అభివృద్ధి గెలుస్తుంది... సేవ గెలుస్తుంది... సత్యం గెలుస్తుంది' అనే సందేశాన్ని బీహార్ ప్రజలు ఇచ్చారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, వాస్తవ సేవను ప్రజలు గుర్తిస్తున్నారని, అందుకే ఎన్డీఏపై విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ విజయం భవిష్యత్తులో మనకు పెద్ద విజయాలు అందిస్తుందని అందరూ ఏకమైతే విజయం మనదేనని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు న్యాలం రాజు, తాజా మాజీ కార్పొరేటర్ మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, మండల అధ్యక్షులు ఆనంద్ రావు, తారక వేణు,బిజెపి నాయకులు ఇల్లందుల ప్రభాకర్, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ పుట్ట వీరేందర్, ఇప్పకాయల కిషోర్, మఠం పవన్, భూపతి చిరంజీవి, దీపక్, నరేష్, శిలా శ్రీనివాస్, భూమేష్ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి ఎడపల్లి గురుకుల సందర్శన





బోధన్, నిజామాబాద్ జిల్లా , నవంబర్ 14 (డీడీ9 వార్త) : రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా నియమితులైన తర్వాత తొలిసారిగా బోధన్ నియోజకవర్గానికి విచ్చేసిన మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఎడపల్లి మండలంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలను సందర్శించారు. నవంబర్ 14 జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి బాలికల చదువు, భోజన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. బాలికలు చదివితేనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని ప్రసంగించిన ఆయన, 10వ తరగతి, ఇంటర్ విద్యార్థినులు 100 శాతం మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. చదువులో వెనుకబడిన విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల సాధించిన మంచి ర్యాంకులను కరస్పాండెంట్ వివరించగా, ముఖ్య సలహాదారులు ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులను అభినందించారు

# బాన్సువాడలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల విజయోత్సవం

- సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు
- పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, కామారెడ్డి జిల్లా డీసిసి కైలాస్ శ్రీనివాస్‌రి





**బాన్సువాడ,నవంబర్ 14(డిడి9 వార్త) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సుమారు 25 వేల మెజారిటీతో విజయం సాధించడంతో బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ఘన విజయోత్సవాలకు వేదికయింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు మరియు కామారెడ్డి జిల్లా డీ సి సి కైలాస్ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించారు. విజయోత్సవాల సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటకానికి పాలాభిషేకం చేసి ఘనంగా జరుపుకున్నారు. కాసుల బాలరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుక్షణం ప్రజల కోసమే పని చేస్తోన్నారని, ఎన్నికల ఫలితాలు దీనిని నిరూపిస్తున్నాయని అన్నారు. ప్రత్యేకంగా తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. విజయోత్సవాల్లో పిఎస్ఎస్ చైర్మన్ ఎర్రబాల కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ ఎంపీపీ ఎజాజ్, జడ్పిటిసి ప్రదీప్ పటేల్, యువజన కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యాబినెట్ హోదా దక్కించుకున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి బోధన్‌లో ఘన సన్మానం



**బోధన్, నిజామాబాద్ జిల్లా , నవంబర్ 14 (డీడీ9 వార్త) :** రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులుగా నియమితులై క్యాబినెట్ హోదా దక్కించుకున్న బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి శుక్రవారం బోధన్ పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా బోధన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో సాలూర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. సాలూర మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, భగవంతుడు ఆయనకు మరిన్ని మంచి పదవులు పొందే ఆశీస్సులు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాలూర పీఏసీఎస్ చైర్మన్ అల్లె జనార్ధన్, ఎన్డీసీసీబీ డైరెక్టర్ జి. శరత్, సాలూర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి, సీనియర్ నాయకులు అల్లె రమేష్, ప్రకాష్ పటేల్, ఖానాపూర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్, బాలాజీ నగర్‌లో ఘనంగా జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకలు





**కూకట్ పల్లి, నవంబర్ 14,(డి డి 9 వార్త)** చిల్డ్రన్స్ డే సందర్భంగా తెలంగాణ స్టేట్ జవహర్ బాల్మంచ్ కోఆర్డినేటర్ మరియు యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో మూసాపేట్ మరియు బాలాజీ నగర్ డివిజన్లలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. బచ్పన్ స్కూల్ మరియు ప్రగతి నగర్ కమిటీ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు దేశ భవిష్యత్తు అని, వారికి మంచి విద్యా%-%అవకాశాలు కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూకట్పల్లి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, బి-బ్లాక్ అధ్యక్షుడు తూమ్ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, చిన్ను పాషా, శేఖర్ గౌడ్, తూము సంతోష్, సచిన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ జేసీ పాఠశాలలో చిత్ర లేఖన పోటీలు



**బోధన్, నిజామాబాద్ జిల్లా , నవంబర్ 14 (డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన చిత్రాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామని ప్రధానోపాధ్యాయుడు బాలచంద్రం తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల నిర్వహణ చేపట్టడంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రదర్శించారు. జోస్ అలూకస్ నగల సంస్థ ఆధ్వర్యంలో రూ. 3 లక్షలకు పైగా విలువైన పలు సామాగ్రిని అందించారు.

# రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు బోధన్ గురుకుల విద్యార్థుల ఎంపిక



**బోధన్, నిజామాబాద్ జిల్లా , నవంబర్ 14 (డీడీ9 వార్త) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యోగ కేంద్రంలో గురువారం జరిగిన నిజామాబాద్ ఉమ్మడి జిల్లా చెస్ పోటీల్లో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ బోధన్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 బాలుర విభాగంలో జంగం రవివర్మ ప్రథమ స్థానంలో నిలవగా, అండర్-14 విభాగంలో ఎంబ శివకుమార్ తృతీయ స్థానం సాధించారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్-కామారెడ్డి జిల్లాల తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎన్. రాజేంద్రప్రసాద్ అభినందించారు..

# నవీన్ యాదవ్ గెలుపుతో.. కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**నవంబర్ 14 డిడి9 వార్త వెంకటాపురం (నూగురు).**
జూబ్లీహిల్స్ లో జరిగినటువంటి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో.. వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ సంబరాల్లో మునిగిపోయింది. పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ సెంటర్లో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పీ. ఏ. సి చైర్మన్ చిడెం మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అన్ని అమలు జరుగుతున్నాయి కాబట్టే, ప్రజలకు అంత మంచి జరుగుతుంది అని విశ్వసిస్తున్నారు కాబట్టే.. ప్రజలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ దేని ఆయన అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు చిడం శివ, యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికుమార్, సీనియర్ నాయకులు కాల్వ సుందర్రావు, పార్టీ యువ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు తొమ్మిది మంది దుర్మరణం



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్ లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. దీంతో తొమ్మిది మంది మృతి చెందగా, సుమారు 30 మంది గాయపడ్డారు. మృతుల్లో పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ఉన్నారు. శుక్రవారం రాత్రి 11.22 గంటల సమయంలో జరిగిన ఈ పేలుడు ధాటికి పోలీసు స్టేషన్ ధ్వంసమైంది. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రకు సంబంధించి ఇటీవల సీజ్ చేసిన పేలుడు పదార్థాల నుంచి శాంపిల్స్ తీస్తుండగా ఈ ఘటన జరిగినట్టు అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. భారీ పేలుడుతో ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయని, ఆ ప్రాంతంలో దట్టమైన పొగ వ్యాపించిందని వెల్లడించారు. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారని, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లో పార్కింగ్‌లో ఉన్న పలువాహనాలకు మంటలు అంటుకున్నాయి. పేలుడు ధాటికి దాదాపు 300 మీటర్ల దూరం వరకు శరీర భాగాలు పడ్డాయని తెలిపారు. ఇటీవల ఫరీదాబాద్‌లోని డాక్టర్ ముజామిల్ షకీల్ ఇంట్లో హర్యానా, జమ్ము పోలీసులు సంయుక్తంగా సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. అక్కడ 3 వేల కిలోల పేలుడు పదార్థాలతో పాటు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకొని నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాటి నుంచి నమూనాలను తీస్తుండగా విస్ఫోటం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. పేలుడుకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలాన్ని శ్రీనగర్ డిప్యూటీ కమిషనర్ అక్షయ్ లబ్రూ పరిశీలించారు.

# తుడుం దెబ్బ" మండల నూతన కమిటీ ఎన్నిక

**హాజరైన తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్**



**నవంబర్ 14 డిడి9 వార్త వెంకటాపురం (నూగురు).** వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా సహాయ కార్యదర్శి కూచంటి చిరంజీవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ వెంకటాపురం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడింది. ఈ ఎన్నికల కార్యక్రమానికి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కబ్బాక శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా ఎన్నికైన మండల కమిటీని అభినందించారు. ఎన్నికైన సభ్యుల వివరాలు. మండల అధ్యక్షుడు. కనితి వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు. కూచంటి చందర్ రావు, సున్నం సీతారాం, బాడిషా రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా నాగేంద్రబాబు (చంటి), సహాయ కార్యదర్శులుగా తాటి ధనకర్, సున్నం రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆదివాసి హక్కుల పరిరక్షణ, భూ హక్కులు, అటవీ హక్కుల మరియు విద్య అవకాశాల సాధన కోసం సమితి బలంగా పనిచేయాలని, కొత్త కమిటీ బాధ్యతతో పనిచేసి ఆదివాసి ప్రజల హక్కుల సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందా మహేష్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సిద్దబోయిన సర్వేశ్వరరావు, మండల ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.